రామయ్యకు ముత్తంగి అలంకరణ

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 26: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం అంతరాలయంలోని మూలమూర్తులకు ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు సోమవారం ధరింపజేశారు. నిత్య పూజలు చేశారు. నిత్య కల్యాణమూర్తులకు బేడా మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రైల్వే రోడ్ ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 26: మండలంలోని ఎర్రగుంట శివారు శాంతినగర్ వద్ద నిర్మించిన రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ)ని ప్రధాని నరేంద్రమోదీ సోమవారం జాతికి అంకితం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రాచలం రోడ్డు నుంచి సత్తుపల్లి వరకు నిర్మించిన రైల్వేలైన్‌లో చంద్రుగొండ– పార్థసారథిపురం రైల్వేస్టేషన్ల మధ్య విజయవాడ– జగదల్ పూర్ జాతీయ రహదారిపై రూ.93 కోట్ల వ్యయంతో నిర్మించిన రోడ్డు ఓవర్ బ్రిడ్జ్‌ని ప్రధాని ఢిల్లి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భద్రాచలం రోడ్డు ఏరియా అధికారి రజనీస్‌కుమార్ మీనా, కొవ్వూరు రైల్వే సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగా చార్యులు, అధికారులు జేమ్స్ ఫాల్, ఈఈ వెంకటేశ్వరరావు, డీఈఈ నాగేశ్వరరావు, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, వైద్యాధికారి ప్రియాంక, నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

పరీక్ష ప్యాడ్‌లు అందుకున్న విద్యార్థులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం మీదేనని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈజీఆర్ వెస్లీ అన్నారు. మేదరబస్తీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎల్.రాములు, ఐఎం భాస్కర్, బి.నాగేశ్వరరావు, హెచ్ఎం బీవీఎల్ కుమార్, వెంకటేశ్వరరావు, స్వామినాథన్, జైన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఎస్‌వో శంకర్

రామవరం, ఫిబ్రవరి 26 : ఎస్అండ్‌పీసీ ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా జర్పుల శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గోదావరిఖని ఆర్1 ఏరియా నుంచి ఆర్జీ3కి వెళ్లి అక్కడ నుంచి జీకేవోసీ వచ్చి సర్వీస్ నుంచి అండర్‌గ్రౌండ్‌కు వెళ్లి అందరి దగ్గర మంచితనాన్ని తన తండ్రి సంపాదించుకున్నారని, మరలా తాను కూడా ఎస్అండ్‌పీసీ అధికారిగా ఏరియాకు రావడం చాలా సంతోషంగా ఉందని శంకర్ అన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఎస్‌వోకు జూనియర్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డి, సెక్యూరిటీ గార్డులు, జమేదార్ నారాయణమూర్తి, సురేశ్, నవీన్ కుమార్, హానోక్ రాజు, జయరాంబాబు, గులాంగౌస్, సీతారాం, శ్రీను, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఈశ్వర్, మురళి పుష్పగుచ్ఛాలు అందించారు.

మణుగూరుకు చెందిన ఆర్మీ జవాను మృతి

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 26: మండలంలోని బాపణకుంట గ్రామానికి చెందిన ఆర్మీ జవాను చల్లా శ్రీనివాస్ (32) సోమవారం బైక్ ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ సెలవుపై మణుగూరుకు వచ్చి భార్య భవానితో కలిసి వరంగల్ జిల్లా చింతపల్లిలో బంధువులను కలిసి తిరిగి మణుగూరుకు వస్తుండగా వరంగల్‌లోని ఉక గ్రామంలో బైక్ ప్రమాదానికి గురై శ్రీనివాస్ మరణించగా అతని భార్య తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది.

8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 26: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఏరియా సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. సోమవారం వైసీవోఏ క్లబ్‌లో మహిళా ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తామని ఏరియాలోని మహిళా ఉద్యోగులు, సేవా ట్రైనర్లు, సేవా సమితి సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఇల్లెందులో ప్రైవేట్ కళాశాలల దందా

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 26: హాల్ టికెట్ కావాలా.. అయితే పాత డ్యూ కట్టాలి.. వార్షికోత్సవానికి ఫీజులు చెల్లించలేదు.. ప్రీ ఫైనల్ పరీక్షలకు హాజరుకాలేదు.. వాటికి ఫీజులు కట్టాలి.. లేనట్లయితే మీకు హాల్ టికెట్ ఇవ్వమని పట్టణంలోని కళాశాలల యజమానులు చెబుతున్నారు. ఈ నెల 28నుంచి ఇంటర్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో పట్టణంలోని కొన్ని కళాశాలలు ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ హాల్‌టికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి బతిమలాడినా వినిపించుకోవడం లేదు. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఐఈవో అధికారిని వివరణ కోరగా కళాశాల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తే విద్యార్థులు నెట్‌లో హాల్‌టికెట్లను పొందవచ్చని సూచించారు. ఇలాంటి ఇబ్బందులు వస్తాయనే ప్రభుత్వం విద్యార్థులకు ఇలాంటి అవకాశం కల్పించిందని అన్నారు. దీంతో విద్యార్థులు నెట్ సెంటర్లకు పరుగులు తీశారు. విద్యాశాఖాధికారులు ఇలాంటి కళాశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్

అర్జీలను స్వీకరిస్తున్న డేవిడ్ రాజ్

భద్రాచలం, ఫిబ్రవరి 26: అర్హులైన ఆదివాసీలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. ఆయన సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. అర్జీదారులు, యూనిట్ అధికారులతో ఆయన మాట్లాడుతూ.. అర్జీలను ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామన్నారు. అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 150 అర్జీలను స్వీకరించినట్లు చెప్పారు. అధికారులు తానాజీ, సురేష్‌బాబు, భాస్కర్, మునీర్ పాషా, శ్రీనివాస్, నారాయణరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

భద్రాచలం, ఫిబ్రవరి 26: పదోతరగతి, ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్నందున గిరిజన సంక్షేమ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు/కళాశాలల్లోని విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అన్నారు. ఆయన సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల ఆచార్యులు, ఉపాధ్యాయులు/అధ్యాపకుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి మరింతగా కేంద్రీకరించాలనారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా రవాణా ఏర్పాటు చేయాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై 29న సదస్సు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన పోస్టర్లను సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ నెల 29న రామచంద్ర కాలేజీలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు.డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఆర్‌డీవో విద్యాచందన, జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు

చెక్ ఇస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 26 : అనారోగ్యంతో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు సోమవారం తన కార్యాలయంలో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వరరావు గత సెప్టెంబర్‌లో అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. సైదేశ్వరరావు సతీమణికి రూ.60 వేల చెక్కును అందజేశారు. పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, డీపీవో సూపరింటెండెంట్లు సత్యవతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తున్న కేంద్రం

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 26 : మూడు సాగు చట్టాల ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చిన హామీని కేంద్రం విస్మరించి మోసగించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఢిల్లీలో రైతాంగం నిర్వహిస్తున్న పోరాటానికి సంఘీభావంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాను సీపీఐ నిర్వహించింది. బందెల నర్సయ్య, వెంకటేశ్వరరావు, సలీం, సారయ్య, రావులపల్లి రవికుమార్, దేవరకొండ శంకర్, పూర్ణచందర్‌రావు, రామకృష్ణ, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగయ్య, వీరస్వామి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 26: సింగరేణి ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని ఎస్‌వోటూజీఎం మల్లారపు మల్లయ్య అన్నారు. సోమవారం ఏరియాలోని ఎస్‌వోటూజీఎం కార్యాలయంలో ఆయన ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 20 మంది ఉద్యోగుల్లో అర్హులైన 8 మంది ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించామన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

వద్దిరాజును కలిసిన ఎడవల్లి

పాల్వంచ, ఫిబ్రవరి 26 : రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు ఎడవల్లి కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఎంపీ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 : మండలంలోని చాతకొండ పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను ఫారెస్టు సిబ్బంది సోమవారం పట్టుకున్నారు. ఫారెస్టు అధికారులను చూసిన టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని రోడ్డుపైన వదిలేసి పరారయ్యాడు. టిప్పర్‌ను అధికారులు సెంట్రల్ పార్కుకి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో సురేష్ తెలిపారు.

కారు ప్రమాదంలో యువకుడి మృతి

టేకులపల్లి, ఫిబ్రవరి 26: స్నేహితుడితో కలిసి ఏటపాకకు వెళ్తుండగా కారు ఆదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టు ఢీ కొనడంతో టేకులపల్లి మండలానికి చెందిన వ్యక్తి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. సోమవారం మండలంలోని రేగులతండా గ్రామానికి చెందిన జటోత్ శ్రీనివాస్(23), తన స్నేహితుడు భూక్యా రాముతో కలిసి ఏటపాకకు కారులో ఆదివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లారు. భద్రాచలం దాటిన అనంతరం ఏపీలోని ఏటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి ఒంటి గంట సమయంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో శ్రీనివాస్‌కు తీవ్రంగా, రాముకు స్వల్పంగా గాయాలయ్యాయి. 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, మూడు నెలల పాప ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి..

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 26 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో జరిగింది. వివరాల్లోకెళ్తే.. రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న పి.శ్రీధర్(39) టైలర్‌గా పనిచేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో భార్య పిల్లలతో కలిసి పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో శ్రీధర్ సోమవారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 26 : పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై ముగ్గురు మహిళలు దాడి చేసిన ఘటన మండలంలోని సీతానగరం పంచాయతీలో ఈ నెల 10వ తేదీన చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతానగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పాల్వంచకు చెందిన కాజులూరి మల్లేశ్ పని చేస్తున్నాడు. పాతకక్షల నేపథ్యంలో పాల్వంచకు చెందిన శాంత, రోజా, బేబి ఈ నెల 10వ తేదీన ఫంక్షన్‌హాల్ వద్ద మల్లేశ్‌తో ఘర్షణ పడి అతడిని గాయపర్చారు. అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కున్నారు. పెద్దమనుషుల వద్ద పంచాయితీ తేలకపోవడంతో సోమవారం పాల్వంచరూరల్ పోలీస్‌స్టేషన్‌లో మల్లేశ్ ఫిర్యాదు చేశాడు. ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విష పురుగు కాటుతో దుక్కిటెద్దులు మృతి

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 26: విష పురుగు కాటు వేయడంతో మూడు దుక్కిటెద్దెలు మృతి చెందాయి. ఆళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు కరకపల్లి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.... ప్రతిరోజులాగానే దుక్కిటెద్దులను పొలంలో కట్టి వేసి, తెల్లవారుజామున వెళ్లి చూసే సరికి సొమ్మసిలి పడి ఉండటాన్ని చూసి పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారిచ్చారు. వీటిని పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు, రెవెన్యూ అధికారులు పాము కాటుతో మృతి చెందినట్లు నిర్ధారించి, పంచనామా చేశారు. వీటి విలువ రూ.లక్ష ఇరవైవేలు ఉంటుందని తెలిపారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 26: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఈజీఎస్ ఏపీవో శ్రీలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామాలయం నిర్మాణానికి విరాళాలు

అశ్వాపురం, ఫిబ్రవరి 26: మండలంలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి మొండికుంట కేవీఆర్ ఫంక్షన్‌హాల్ అధినేత కల్లెం వీరారెడ్డి, కుమారుడు కళ్లెం జన్నారెడ్డిలు సోమవారం రూ.లక్ష అందజేశారు. అదేవిధంగా కొల్లూరు లింగారెడ్డి కుమారులు వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, కుటుంబ సభ్యులు ప్రధాన ఆలయ గర్భగుడికి రూ.2లక్షల ఖర్చుతో తలుపులు చేయించి ఇచ్చేందుకు హామీ ఇచ్చారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

అశ్వాపురం, ఫిబ్రవరి 26: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండలంలోని మల్లెమడుగు గ్రామానికి చెందిన అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహిత తాళ్లూరి దేవమణి అన్నారు. సోమవారం మల్లెలమడుగు జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం కళామతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ కిట్లు, ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండ రామాలయం చైర్మన్‌గా కృష్ణయ్య

చండ్రుగొండ, ఫిబ్రవరి 26: మండలంలోని రావికంపాడు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ దేవస్థానం కమిటీ చైర్మన్‌గా ఇనుముల కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కైనాడు. సోమవారం ఆలయంలో పాలకమండలి, గ్రామస్తుల సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా మద్దిరాల చిన్నపిచ్చయ్య, గౌరవ అధ్యక్షుడిగా కుక్కల రాములు, వైస్ ప్రెసిడెంట్‌గా పెనుగొండ నర్సింహారావు, కోశాధికారిగా మద్దిబోయిన రాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఊరేగింపు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 26: మండలంలోని సమితిసింగారంలోని శ్రీకోదండరామాలయం ధ్వజ స్తంభం ప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. మహిళల కోలాటం ఆడారు. మార్చి 4వ తేదీ నుంచి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు!

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 26 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ కాంకేర్ జిల్లాలో సోమవారం జవాన్లు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. జిల్లాలోని కోయిలాబేడ్ పోలీస్‌స్టేషన్ పరిధి ఆల్‌పరస్ అడవుల్లో డీఆర్‌జీ భద్రతా దళాలు సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య భీకరపోరు కొనసాగింది. భద్రతాదళాలు సురక్షితంగా ఉన్నట్లు ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఎలసెల తెలిపారు.

సామూహిక కైలాస గౌరీ నోము

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 26: మాఘమాసం మంచి తరుణం కావడంతో మహిళలచే సోమవారం స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక కైలాస గౌరీ నోమును ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్తా సుమాకర్ నిర్వహించారు. ముత్తయిదువులతో పసుపు కుంకుమ పూజలను అర్చకులు బుర్రా సత్యమూర్తి, అచ్యుత్ నిర్వహించి చీర సారె అందజేశారు.

భక్తిశ్రద్ధలతో షబే బరాత్ జాగరణ

రామవరం, ఫిబ్రవరి 26 : భక్తిశ్రద్ధలతో ముస్లింలు ఆదివారం రాత్రి 'షబే బరాత్' జాగరణ చేశారు. ఈ ప్రత్యేక నమాజ్‌లో మహ్మద్ రహ్మాత్ హుస్సేన్, అబ్దుల్ ఉమర్, మహ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఉపాధి హామీ పనులు

కరకగూడెం, ఫిబ్రవరి 26: మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండలంలోని కొత్తగూడెం పంచాయతీ కోరంవారిగుంపు పరిధిలోని ఈసం దూలయ్య కుంటలో సోమవారం ఉపాధి కూలీలు మట్టి తీసి పొలాలకు తరలించి చదును చేశారు. సీనియర్ మెట్లు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వ్యవసాయ పనులు పూర్తికావడంతో కూలీలు ఉపాధి పనుల వైపు మొగ్గు చూపుతూ ఉపాధి పొందుతున్నారు.

3న శ్రీరామగిరిలో భద్రాద్రి రామయ్య కల్యాణోత్సవం

భద్రాచలం, ఫిబ్రవరి 26: వచ్చే నెల 3న ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా వీఆర్ పురం మండలంలోని శ్రీరామగిరిలోగల సుందర సీతారామచంద్రస్వామి ఆలయంలో భద్రాద్రి రామయ్య కల్యాణోత్సవం ఉంటుంది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి సోమవారం ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రచార రథం ద్వారా వివిధ ప్రాంతాల్లో కల్యాణోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే శ్రీరామగిరిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

భద్రాచలం, ఫిబ్రవరి 26: జిల్లాలోని నిరుద్యోగ యువతకు వృత్తి, విద్యాకోర్సుల్లో ఐటీసీ ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ, ఐటీసీ పీఎస్‌పీడీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు 'ప్రథమ్' కోఆర్డినేటర్ నునావత్ వెంకట్రావు ఓ ప్రకటనలో తెలిపారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు వయసు వారు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 76599 61854 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

పట్టపగలు చోరీ

అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 26: పట్టపగలు గుర్తుతెలియని వ్యక్తులు ఓ అపార్ట్‌మెంట్‌లో చోరీ చేసిన ఘటన పట్టణంలో సోమవారం చోటు చేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఉన్న అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రైతు మాదాల విజయకృష్ణ(బుల్లబ్బాయ్) పిల్లలు స్కూల్‌కి వెళ్లడంతో భార్యతో కలసి మధ్యాహ్నం షాపింగ్‌కు వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు అపార్టమెంట్‌లోకి చొరబడి ఇనుప గేటును పగలుకొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువాలోని రూ. 25 వేలు నగదు, నాలుగు కాసుల బంగారు గొలుసు, రెండు ఉంగరాలు ఎత్తుకెళ్ళినట్లు బాధితులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయన్నునట్లు తెలిపారు.

వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

అశ్వాపురం, ఫిబ్రవరి 26: గత నెల 30న భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌కు ఎంపీపీ కంచుగట్ల వీరభద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. అవిశ్వాస తీర్మానంపై అశ్వాపురం రైతువేదికలో ఇన్‌చార్జి ఆర్డీవో సుమ ఆధ్వర్యంలో సోమవారం అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేశ్, ఎంపీటీసీలు బేతం రామకృష్ణ, కొర్సా చిన్న ముత్తయ్య, ఏనిక రవి, కొమరం చిట్టెమ్మ, తుళ్లూరి గంగాభవానీ, గాదె జయ హాజ